# కందికట్కూర్‌లో ఘనంగా ఎల్లమ్మ తల్లి జాతర

**హాజరైన ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ నియోజకవర్గ ప్రజలపై అమ్మవారి దీవెనలు ఉండాలని ప్రార్థన**







**మానకొండూర్ మే 28(పిసిడబ్ల్యూ న్యూస్):** మానకొండూర్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ గ్రామంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న శ్రీ ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ జాతర వేడుకలకు మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు & టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణకి గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు, భక్తులు ఘన స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాలు, సంప్రదాయ కళారూపాలు, మంగళహారతులతో ఆయనకు స్వాగతం అందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రైతాంగం అభివృద్ధి చెందాలని, ప్రతి ఇంటా ఆయురారోగ్యాలు నెలకొనాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంలో గ్రామ దేవతల జాతరలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ప్రజల ఐక్యతకు, ఆధ్యాత్మిక భావన పెంపొందించడంలో ఇటువంటి జాతరలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో మానకొండూర్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అలాగే గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జాతర సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు బోనాలు సమర్పించగా యువకులు సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఊట్కూరి రమణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య, గ్రామ కాంగ్రెస్ నాయకులు యాస తిరుపతి, విజయ్, రజినీకాంత్, మహేష్, మరియు మండల సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువకులు, కార్యకర్తలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే గ్రామ ప్రజలతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం విశేషంగా నిలిచింది.

# కళ కలగానే మిగిలిపోతుంది

**• కళాకారులను ప్రభుత్వ ఆదుకోవాలి • చిందు యక్షగాన కళాకారుడు గడ్డం ధనుంజయ**



**చిట్యాల మే 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలం తిర్మలాపూర్ గ్రామంలోని ఐదు రోజుల నుండి చిందు యక్షగాన కళాకారుడు గడ్డం ధనంజయ మాట్లాడుతూ తిరుమలాపూర్ గ్రామంలో గత 20 సంవత్సరాల క్రితం ప్రదర్శన చేశామని ఇప్పుడు ఆరు ప్రదర్శనలు ఈరోజు సతీ సావిత్రి నాటకము తో గ్రామంలో మా ఆటలు ముగింపు అవుతాయని ,మా తాత ముత్తాతల వారసత్వం నుండి ఈ ప్రదర్శనలు ఇస్తున్నామని అన్నారు మాదిగ కులస్తులను యాచించే వాళ్లము సింధు కళాకారులం వీధి నాటకాలను ,రాస్తలైరా దాటుకుంటూ , కన్న పిల్లలను వదిలేసి సంచార జీవితాన్ని గడుపుతూ ఎక్కడ పడితే అక్కడికి వెళ్లి మా కల నైపుణ్యాన్ని ప్రదర్శిస్తాము ఇతి సాలను, పురాణాలను రంగ స్థలంపై అద్భుతమైన ప్రదర్శనలు ఇస్తూ పాటలు పాడుతూ దరువులు వేస్తూ, డప్పు, తాళం, మధ్యలో వంటి సాంప్రదాయాల వాయిద్యాలను వాడుతామని మరియు ప్రభుత్వ పథకాల అవగాహన కల్పించే విధంగా ఎన్నో వేదికమీద ప్రదర్శనలను చేస్తున్నామని నేటి ఆధునిక కాలంలో జీవన ప్రమాణాలు మారడంతో నా ప్రాచీన కళ అంతరించి పోయే ప్రమాదం ఉందని మాకు ఆదరణ తగ్గిందని మా కళాకారులను ఆదుకోవడానికి సంప్రదాయాలు కాపాడుకోవడానికి ప్రభుత్వం ద్వారా ఏదైనా సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డం నీలకంఠం, రాజేశ్వర్ ,కనకయ్య , శంకర్ ,పెద్ద సమ్మయ్య, గడ్డం శంకర్, సంజీవ పాల్గొన్నారు

# ఎన్టీఆర్ అమరకీర్తికి ఖమ్మం నీరాజనం

**పసుపు సంద్రమైన మహానాడు ముగింపు సభ!**

**నిరుపేదల గుండె చప్పుడు 'అన్నగారు'**

**ఎన్టీఆర్ ఆశయాల సాధనే ధ్యేయంగా కదంతొక్కిన తెలుగు తమ్ముళ్లు**








**ఖమ్మం ప్రతినిధి, మే 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలుగుజాతి ఆత్మగౌరవ ప్రతీక, పేదల పెన్నిధి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు జయంతి వేడుకలు గురువారం ఖమ్మం నగరంలో భావోద్వేగాల మధ్య, అంబరాన్నంటే ఉత్సాహంతో ముగిశాయి. రూపాయికే కిలో బియ్యం, పక్కా గృహాలు, మహిళలకు ఆస్తి హక్కు వంటి విప్లవాత్మక నిర్ణయాలతో కోట్లాది మంది హృదయాలలో 'దైవం'గా కొలువైన అన్నగారి స్మరణతో ఖమ్మం గడ్డ పులకించింది. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన ఆశయాలు ప్రతి కార్యకర్త గుండెల్లో సజీవంగా ఉన్నాయని నిరూపిస్తూ.. మహానాడు ముగింపు సభ నభూతో నభవిష్యతి అన్న చందంగా సాగింది. చరిత్రలో నిలిచిపోయేలా సాగిన ఈ రెండు రోజుల పండుగలో, ఎండ తీవ్రతను సైతం లెక్కచేయకుండా వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తల కోలాహలం చూస్తుంటే.. ఎన్టీఆర్ పై ఉన్న అచంచలమైన అభిమానం, గౌరవం స్పష్టంగా కనిపించాయి. **ఆటపాటల కోలాటం.. పసుపు రంగుల ముత్యాల పందిరిగా మారిన వేదిక.!** అధినేత పిలుపుతో డిజిటల్ స్క్రీన్లపై వీక్షించిన శ్రేణులు.. తెలంగాణలోనే ఖమ్మం టాప్.! పర్యావరణ హితంగా, ఇంధన పొదుపును ప్రోత్సహించాలనే ప్రధాని మోదీ పిలుపును గౌరవిస్తూ.. ఎక్కడి వారు అక్కడే వర్చువల్ (డిజిటల్) స్క్రీన్ల ద్వారా మహానాడును వీక్షించాలని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఈ క్రమంలో ఖమ్మంలో ఏర్పాటు చేసిన భారీ స్క్రీన్ల ముందు కార్యకర్తలు నూతనోత్సాహంతో కదంతొక్కారు. మహిళల సాంప్రదాయ కోలాటాలు, ఆటపాటలు, ముత్యాల సందళ్లతో సభ ప్రాంగణం మార్మోగింది. కార్యకర్తల కళ్లలో నూతన ఉత్తేజం, పార్టీ పట్ల నిబద్ధత ఉట్టిపడ్డాయి. **"కార్యకర్తల త్యాగాలే పార్టీకి శ్రీరామరక్ష.!"** "రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఖమ్మంలో ఏర్పాటు చేసిన ఈ మహానాడును, భానుడి భగభగలను సైతం తట్టుకుని ఇంత పెద్ద ఎత్తున విజయవంతం చేసిన తెలుగు తమ్ముళ్లకు, అభిమానులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. ప్రతి ఒక్క కార్యకర్త సొంత ఖర్చుతో, సొంత బాధ్యతతో శ్రమించడం వల్లే ఈ రోజు తెలంగాణ వ్యాప్తంగా ఖమ్మం జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. ఇది అన్నగారిపై మనకున్న ప్రేమాభిమానాలకు నిదర్శనమని టిడిపి ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అన్నారు. పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు నిర్వహించిన మహానాడుకు జిల్లా వ్యాప్తంగా అపూర్వ స్పందన లభించిందన్నారు. ఈ ముగింపు వేడుకల్లో పార్టీ సీనియర్ నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, కాపా క్రిష్ణ మోహన్, కేతినేని హరీష్, వనమా వాసు, కొండబాల కర్ణాకర్, వడ్డేం , తాత సుధాకర్, మల్లెంపాటి అప్పారావు, మందడపు సుధాకర్, వాసిరెడ్డి భాస్కరరావు, గుత్తా సీతయ్య, మీగడ రామారావు, అరెం వరలక్ష్మి, రాజరాజేశ్వరి, ఝాన్సీ, మేకల సత్యవతి, వక్కంతుల వంశీ, నున్న నవీన్, కన్నేటి పృథ్వీ, కూచిపూడి జై, నాగార్జున శ్రీను, మురళి, గుండెపిన్ని నాగేశ్వరరావులతో పాటు భారీ సంఖ్యలో డివిజన్, గ్రామ, మండల శాఖల అధ్యక్ష కార్యదర్శులు, మహిళా నేతలు, అభిమానులు పాల్గొని మహానాడును ఒక మహోత్సవంగా మార్చారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో కృతజ్ఞతా సదస్సును విజయవంతం చేయాలి: మందాల రవీందర్ రెడ్డి



**చిట్యాల మే 28(పీసీడబ్ల్యూ న్యూస్):** ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర సహాయ కార్యదర్శి మందల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు గౌరవ డాక్టర్ చీమ శ్రీనివాస్ అధ్యక్షతన ఈ నెల 31న బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కొరకు తెలంగాణ ప్రభుత్వం కే కేశవరావు అధ్యక్షులుగా పొన్నం ప్రభాకర్ అద్దంకి దయాకర్ కోదండరాం మోతే శోభన్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ గార్లు సభ్యులుగా ఏర్పాటు చేసిన కమిటీకి జీవో నంబర్ 269 ద్వారా విస్తృతాధికారాలు కల్పించినందుకు కేకే కమిటీకి కృతజ్ఞతాపూర్వక సదస్సుకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు విధిగా హాజరై విజయవంతం చేయాలన్నారు. అలాగే కే కేశవరావు కమిటీ అతి త్వరగా ఉద్యమకారుల గుర్తింపును పూర్తి చేసి ఉద్యమకారులను అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు.

## దైవభక్తికి ప్రతిరూపంగా బక్రీద్ పండుగ



**చిట్యాల మే 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలోని కౌసర్ ఏ మజీద్ ఆవరణలోని ఈద్గా మైదానంలో చిట్యాల మండల ముస్లింలు ఎంతో భక్తిశ్రద్ధలతో నమాజు చేసుకొని ఒకరినొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు ఈ సందర్భంగా మాజీ కోఆప్షన్ సభ్యులు మొహమ్మద్ రాజ్ మహమ్మద్ మాట్లాడుతూ ముస్లింలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగలలో బక్రీద్ పండుగ ఒకటి త్యాగం ప్రేమ దైవభక్తికి ప్రతిరూపం గా బక్రీద్ పండుగ అని తెలియజేశారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై నా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సతీష్ మాట్లాడుతూ పండుగలు ప్రతి సమాజంలో సంస్కృతిని తెలియజేస్తాయని ముఖ్యంగా ముస్లిం లు బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. మజీద్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు అజమత్మియా హైదర్బాషా వైస్ ప్రెసిడెంట్ షఫీ జాయింట్ సెక్రెటరీ అక్బర్ ట్రెజరర్ షేక్ హుస్సేన్ కమిటీ సభ్యులు ఆటో అంకుష్ జలీల్ అశ్మతావలి అల్లి పాషా ఆరిఫ్ , తిరుమలాపురం నవాబుపేట చిట్యాల మండల కేంద్రంలో చెందిన ముస్లిం సోదరులు పాల్గొన్నారు

## నిరుద్యోగులకు 'రాకేష్ రెడ్డి ఈ-క్లాస్‌రూమ్' డిజిటల్ వరం

**• ఖమ్మంలో యాప్ ఆవిష్కరణ! • ఫీజులు కట్టలేక, కోచింగ్ వెళ్లలేక ఇబ్బందిపడే పేద విద్యార్థులకు ఉచిత విద్యతో కొండంత అండ • కోచింగ్ అందని గ్రామీణ యువతకు సాంకేతికతతో చేరువైన ఉద్యోగ అవకాశాల మార్గదర్శి • విద్య, ఉపాధి, భవిష్యత్ లక్ష్యాల సాధనకు అండగా నిలుస్తామన్న బీఆర్ఎస్ నాయకులు**






**ఖమ్మం ప్రతినిధి, మే 29 (పిసిడబ్ల్యూ న్యూస్) :** నిరుద్యోగ యువత ఆశలు, ఆకాంక్షలకు సాంకేతికతను వారధిగా మార్చుతూ, ప్రభుత్వ ఉద్యోగాల సాధనలో వారికి అండగా నిలవాలనే సంకల్పంతో రూపొందించిన "రాకేష్ రెడ్డి ఈ-క్లాస్‌రూమ్" యాప్‌ను ఖమ్మం పట్టణంలోని ప్రభుత్వ గ్రంథాలయం ఎదురుగా ఉన్న ఐఎంఏ ఫంక్షన్ హాల్‌లో గురువారం ఘనంగా ప్రారంభించారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన ఏనుగుల రాకేష్ రెడ్డి సంయుక్తంగా యాప్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హాల్ మొత్తం యువత ఉత్సాహంతో కళకళలాడింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన విద్యార్థులు, నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఉద్యోగాల కోసం పోరాడుతున్న యువతకు ఈ యాప్ ఒక ఆశాకిరణంగా మారుతుందనే ఆశాభావం వ్యక్తమైంది. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. నేటి యువత ఎంతో చైతన్యవంతమైన "జెన్-జెడ్" తరం అని, వారి ఆశయాలు, అవసరాలను అర్థం చేసుకొని వారికి ఉపయోగపడే విధంగా ఏనుగుల రాకేష్ రెడ్డి రూపొందించిన ఈ యాప్ అభినందనీయమని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు పూర్తిగా ఉచితంగా అందిస్తున్న ఈ వేదికను ప్రతి యువకుడు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన కోచింగ్ అందించాలనే లక్ష్యంతో ఈ యాప్‌ను రూపొందించినట్లు తెలిపారు. కోచింగ్ సెంటర్ల ఫీజులు, హాస్టల్ ఖర్చులు భరించలేని గ్రామీణ యువత తమ స్వగ్రామాల్లోనే ఉంటూ, ఉద్యోగాలకు సిద్ధమయ్యేలా అత్యాధునిక సౌకర్యాలతో ఈ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. "ఉద్యోగం కోసం కలలు కంటున్న ప్రతి యువకుడి విజయంలో నా వంతు పాత్ర ఉండాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాను. ఆర్థిక ఇబ్బందులు చదువుకు అడ్డంకిగా మారకూడదు. ప్రతి పేద విద్యార్థి పోటీ పరీక్షల్లో విజయం సాధించాలనే లక్ష్యంతో ఈ యాప్‌ను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు. మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ... ఉన్నత విద్యావంతుడైన రాకేష్ రెడ్డి యువత సమస్యలను దగ్గరగా అర్థం చేసుకున్న నాయకుడని అన్నారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రూపొందించిన ఈ యాప్ వారికి ఉపయోగకరమైన మార్గదర్శకంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఉద్యోగాల సాధన కోసం పోరాడుతున్న యువతకు ఈ డిజిటల్ వేదిక కొత్త అవకాశాలను తెరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వర్లు, బొల్లం మల్లయ్య యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్జేసి కృష్ణ, విజయ్ కుమార్, పట్టణ అధ్యక్షులు పగడాల నాగరాజు, మనీషా, మాజీ కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. నిరుద్యోగ యువత కళ్లల్లో ఆశలు నింపుతూ, పేద విద్యార్థుల విజయ ప్రయాణానికి తోడుగా నిలిచే లక్ష్యంతో ప్రారంభమైన "రాకేష్ రెడ్డి ఈ-క్లాస్‌రూమ్" యాప్ ఖమ్మం జిల్లాలో విద్యా, ఉపాధి రంగాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలికిందనే అభిప్రాయం కార్యక్రమంలో వ్యక్తమైంది.

